https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 8

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం / అక్టోబర్ 11 / 2022

https://vijayamdaily.com





## గ్రూపు-1 పరీక్షను

# ప్రశాంతంగా చేపట్టాలి

- **ఉన్నతాధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 10(విజయంన్యూస్):** ఈ నెల 16 న నిర్వహించే గ్రూప్-1 పరీక్షను ప్రశాంతంగా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.



గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో టిఎస్ పీఎస్ సి ద్వారా నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్ష ఏర్పాట్లపై అధికారులు, లైజనింగ్, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులతో పాటు పరీక్షలు జరుగనున్న కళాశాలల ప్రిన్సిపాళ్లతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలను లైజనింగ్ అధికారులు పరిశీలించాలని, సౌకర్యాలు, ఇన్విజిలేటర్లు, హాల్ సూపరింటెండెంట్లు తదితర నియామక ఏర్పాట్లు జరిగాయా చూడాలని అన్నారు. కేంద్రాలలో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలని, ప్రశ్నపత్రాలను పంపిణి మొత్తం సిసి కెమరాల ద్వారా చేపట్టాలని, కెమరాలు లేని చోట వీడియో కెమరాల ద్వారా రికార్డు చేయాలని అన్నారు. పరీక్షకేంద్రాల వద్ద అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు అందుబాటులో ఉండాలని, వీరితో పాటు ఫ్లయింగ్ స్క్వార్డ్ టీంను కెమేరాతో పాటుగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలకు వచ్చే వికలాంగులకు ఇబ్బందులు తలెత్తకుండా ర్యాంపు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, మొదటి అంతస్థులో ఎగ్జామ్ ఉన్నట్లయితే వారికి గ్రౌండ్ ఫ్లోర్ లో పరీక్షకు అనుమతించేలా చూడాలని, పరీక్షా కేంద్రం వద్ద

- మిగతా 3లో



## గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలి

- **అధికారులకు కలెక్టర్ ఆదేశం**
- **గ్రీవెన్స్ డేకు భారీగా అర్జీదారులు**

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 10(విజయంన్యూస్):** ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును పరిశీలించి త్వరితగతిన పరిష్కారించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ దే"లో అర్జీదారులను నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. 'ఈ సందర్భంగా, చింతకాని మండలం చిన్నమండవ గ్రామంకు చెందిన జడ రవి తనకు దళితబంధు పథకం క్రింద అర్హత పొందుటకు పేరును నమోదు చేయించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్సీకార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం ధంసలాపురం కాలనీకి చెందిన తోట సూరమ్మ తాను అంగవైకల్యంతో తీవ్ర ఇబ్బందులు

- మిగతా 2లో

## సర్కార్ భవనాల

# నిర్మాణానికి భూమి పూజ

- **పోలీస్, తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ..**
- **ఎంపీలు నామా, వద్దిరాజు, కలెక్టర్, పోలీస్ కమిషనర్**
- **పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని కార్యాలయాలు ఒకే చోట ఎర్పాటు..మంత్రి పువ్వాడ.**

**రఘునాథపాలెం/ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 10(విజయంన్యూస్):** సర్కార్ వారి భవనాల నిర్మాణానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం భూమి పూజ చేశారు. రఘునాథపాలెం





మండల కేంద్రంలో ఒకే ప్రాంగణంలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండాలనే ఆలోచనతో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో నూతన పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి రూ. 50లక్షల చొప్పున, రూ. 1కోటి నిధులు మంజూరు చేయగా, ఆ భవనాల నిర్మాణానికి ఆయన ఎంపీలు నామా నాగేశవరరావు, వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంకు మంజూరైన నూతన

- మిగతా 2లో



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- **రాష్ట్రంలో సీఎం కేసీఆర్, జిల్లాలో మంత్రి అజయ్ వి మాటలమాంత్రీకులు**
- **రాహుల్ గాంధీది దేశ క్షేమ యాత్ర, కేసీఆర్ ది కుటుంబ దోపిడి యాత్ర**
- **కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమాభివృద్ధి చేస్తాం**
- **మంత్రి అవినీతిని బయటకు తీస్తాం.. మమతాసుపత్రి సంగతేంటో చూస్తాం**
- **రఘునాథపాలెంలో భారత్ జోడో గ్రామ యాత్రలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగరకమిటీ అధ్యక్షుడు ఎండీ. జావిద్**
- **గ్రామగ్రామాన నిరాజనం పలికిన జనం**

**రఘునాథపాలెం, అక్టోబర్ 10 (విజయంన్యూస్):** రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, ప్రజలేవరు అదైర్య పడోద్దని, ఖచ్చితంగా ప్రజలందరి సంక్షేమభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పీసీసీ మెంబర్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్ తెలిపారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జావిద్ ఆధ్వర్యంలో భారత్ జోడో గ్రామయాత్ర కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు

- మిగతా 3లో





# సర్కార్ భవనాల నిర్మాణానికి భూమి పూజ

**(మొదటి పేజీ తరువాయి)**

ఆసరా పెన్షన్లను మంత్రి పువ్వాడ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి ఎంపీలు నామా నాగేశవరరావు రూ.25 లక్షలు, వద్దిరాజు రవిచంద్ర రూ.25లక్షలు పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయాలకు నిధులు మంజూరు చేయడం పట్ల వారికి మంత్రి పువ్వాడ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి పువ్వాడ మాట్లడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం మండల కార్యాలయాలు అన్ని ఒకే ప్రాంగణంలో ఉండాలనే సంకల్పంతో ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి నిర్విరామంగా పోరాడటం జరిగిందన్నారు. ఒకప్పుడు ఖమ్మం అర్బన్ మీద కొనసాగిన మండలంకు నిధులు ఉండేవి కాదన్నారు. ఎందుకని ఆరా తియ్యగా అర్బన్ మండలం పేరు మీద ఉండేసరికి ఇది జిల్లా కేంద్రంలో అంతర్భాగమని భావించిన అధికారులు నిధులు ఇవ్వలేదన్నారు. అర్బన్ అన్న పేరు ఉండేసరికి అభివృద్ధి చెందిన మండలంగా భావించారు నాటి పాలకులు అని, ఖమ్మం కు కూత వేటు దూరంలో ఉన్నామనే గానీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది రఘునాథపాలెం మండలం.. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి నా సీడీపీ నిధులన్నీ మొత్తం మండలానికి కేటాయించడం జరిగిందని, గ్రామాలకు సరిగ్గా రోడ్లు కూడా ఉండేవి కాదన్నారు. రూ.2 కోట్లతో మండలంలోని అన్ని రోడ్లు జీఎస్బీ రోడ్లు చేయగలిగాను, గడచిన మూడేళ్లలో ఆయా జీఎస్బీ రోడ్లు అన్ని సీసీ రోడ్లు చేసుకోగలిగామన్నారు. గడచిన మూడేళ్లలో దాదాపు రూ.100 కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేసుకోగలమన్నరు. ఆఖరికి ట్రాన్స్‌కో శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసి సీఎస్ఆర్ నిధులు రూ.2కోట్లు తెచ్చుకోగలిగామన్నారు. గతంలో మండలం కు ఒక్క చెరువు, ఒక్క ట్యాంక్ బండ్ ఉండటం గొప్ప... కానీ నేడు ప్రతి మందలంకు ట్యాంక్ బండ్ చేసుకోగలుగుతున్నాం.

మండల కేంద్రంలో 20వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో మార్కెటింగ్ గోడౌన్ నిర్మాణ జరుగుతుందన్నారు. పక్కనే విత్తన పరిశోధన కేంద్రం, సీడ్ గోడౌన్ డబుల్ బెడ్ రూం ఇళ్లు, స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్, కొత్తగా మండలంకు మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మంజూరు చేసుకున్నామని ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకోగలిగామన్నారు.

మండలంలో అర్హులైన వారిని కేసీఆర్ గారి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది వివరించారు. గతంలో రఘునాథపాలెం మండలంలో 6150 ఆసరా, ఇతర పెన్షన్ లు ఉండగా అదనంగా 1395 కొత్త పెన్షన్ లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో త్రాగునీరు, రోడ్లు వేసుకున్నాం, డ్రైన్ లు వేసుకున్నాం, సింగిల్ రొడ్లుగా ఉన్నవి బీటీ డబుల్ రోడ్డుగా విస్తరించుకొగలిగామన్నారు. ఒకప్పుడు గ్రామాల్లో తీవ్రంగా ఉన్న విద్యుత్ సమస్యను తెరాస ప్రభుత్వంలో అధిగమించామన్నారు. కరెంట్ ఉందో లేదో తెలియని పరిస్థితుల నుండి నేడు నిరంతర నాణ్యమైన విద్యుత్ ను అందించే స్థాయికి చేరుకున్నామన్నారు.

**చిన్న జిల్లాల ఏర్పాటుతోనే అభివృద్ధి : నామా నాగేశ్వరరావు**



చిన్న జిల్లాల ఏర్పాటుతో అభివృద్ధి జరుగుతుందని,అందుకే సీఎం కేసీఆర్ ముందుచూపుతో 33 జిల్లాలు ఏర్పాటు చేశారని, తద్వారా ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక అభివృద్ధి చెందామన్నారు. భూముల ధరలు పెరిగి, పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. 24 గంటల కరంట్, రైతు బంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, ప్రతి గుమ్మానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి రూ. 15 లక్షలు, పోలీస్ స్టేషన్ భవనానికి రూ. 10 లక్షలు తన ఎంపీ ల్యాడ్ నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

**ఖమ్మం జిల్లా అభివృద్ధిలో హైదరాబాద్ తో పోటీ పడుతుంది: వద్దిరాజు**

కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం క్రొత్త జిల్లాల ఏర్పాటుచేసినట్లు, 600 పైచిలుకు మండలాలను పెంచినట్లు తెలిపారు. జిల్లా అభివృద్ధిలో హైదరాబాద్, వరంగల్ లకు పోటీ పడుతున్నదని ఆయన అన్నారు. అన్ని రంగాల్లో ఖమ్మం ముందంజలో ఉందని ఆయన అన్నారు. తహసీల్దార్, పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు తన ఎంపీ ల్యాడ్ నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.



జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా చేయూత నిస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఏర్పడ్డ క్రొత్త మండలం రఘునాథపాలెం అని అన్నారు. ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలు రావాలనే, ప్రజలకు సులభతరం కావాలని కార్యాలయాలు ఒకే చోట ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. పనులు త్వరగా పూర్తయేట్లు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కార్యక్రమంలో క్రొత్తగా ఆసరా పెన్షన్లు మంజూరయిన లబ్దిదారులకు ఆసరా మంజూరు కార్డులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ ఛైర్మన్ శేషగిరి రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లక్ష్మీ ప్రసన్న, , జెడ్పిటిసి మాలోతు ప్రియాంక,ఎంపిపి భూక్యా గౌరి, సర్పంచ్ గుడిపుడి శారద, అధికారులు తదితరులుపాల్గొన్నారు.

**రూ.90 లక్షలతో అభివృద్ధి పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు..**



ఖమ్మం నగరంలో పలు డివిజన్ లలో రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఖమ్మం నగరంలోని 6వ డివిజన్ ఖానాపురంలో రూ.45 లక్షలు, 22వ డివిజన్ సంభాని నగర్ నందు రూ.45 లక్షలు మొత్తం రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్స్, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు పల్లా రోజ్ లేన, నాగండ్ల కోటి, చామకురి వెంకన్న, మున్సిపల్ డీఈ లు స్వరూప రాణి, రంగారావు, నవ్య జ్యోతి, సిబ్బంది, డివిజన్ నాయకులు ఉన్నారు.

# గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

పడుచున్నానని తనకు వీల్చైర్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారిని ఆయన ఆదేశించారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామ పంచాయితీ, ఎల్లన్న గ్రామం ప్రజలు తమ గ్రామంలో ఎన్.సి.ఎల్.పి స్కూల్లో విద్యాబోధన ప్రారంభం కాలేదని, మౌళికవసతులు కల్పించగలరని సమర్పించిన ధరఖాస్తును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాధికారి, ఎన్.సి.ఎల్.పి బాలవెలుగు పి.డికి సూచించారు. కల్లూరు మండలం శాంతి నగర్‌కు చెందిన ఖమ్మంపాటి సుధారాణి తన భర్త కరోణ బారిన పడి మరణించినాడని, తాము కడు పేద కుటుంబమునకు చెందిన వారమని, ఆర్థిక సహాయం అందించి ఆదుకోగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి సూచించారు. ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామ ముంపు రైతులు అనుమోలు వెంకటేశ్వరరావు, జి. శ్రీహరి నారాయణ, ఏ. హనుమంతరావు, బి.రామారావులు తమ గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవనం ప్రాంతంలో వరదముంపు ఉంటుందని, మరోక చోట నిర్మించగలరని 'సమర్పించిన దరఖాస్తును పరిశీలించాల్సిందిగా జిల్లా పంచాయితీ అధికారికి సూచించారు.

అనంతరం అధికారులతో తమ కార్యాలయ ఫైళ్ళన్ని ఈ-ఆఫీస్ లో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. "గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# అయ్యప్పలకు అన్నప్రసాదం వడ్డించిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం: అఖిల భారత అయ్యప్ప దీక్షా సమితి వ్యవస్థాపకులు తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం వడ్డించారు. నగరంలోని వీడీవోస్ కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి అయ్యప్పకు వద్దిరాజు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పలతో కొద్దిసేపు ముచ్చటించారు. సమితి ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా కొనసాగుతున్న అన్నప్రసాదాల గురించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ, రవిచంద్ర కొన్నేళ్లుగా గుడులు,గోపురాల నిర్మాణాలకు, మరమ్మతులకు, బ్రాహ్మణులకు,పేదల చదువులకు, పెళ్లిళ్లకు, ఉన్నతికి అందిస్తున్న సేవలను కొనియాడారు.

# గ్రూపు-1 పరీక్షను ప్రశాంతంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎవరికి ఏ రూంలో పరీక్షను నిర్వహించేది తెలిపేలా రూట్ మ్యాప్‌తో డీ స్నే బోర్డులను ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్, త్రాగునీరు తదితరాలకు సూచిక బోర్డులు పెట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మంచినీరు, టాయిలెట్లు సక్రమంగా ఉండేలా చూడాలని, ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ముందుగానే సరిచూసుకోవాలని అన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగానే సందర్శించి అవగాహనకు రావాలని ఆయన తెలిపారు. అభ్యర్థులు ఉ. 8.30 నిమిషాలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఉ. 10. 15 నిమిషాలకు పరీక్షా కేంద్రం గేట్ మూసివేస్తారని ఆయన అన్నారు. హాల్ టికెట్ తోపాటు ఏదేని ఒక ధ్రువీకరణ పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ కార్డ్, ఉద్యోగి అయితే ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ తదితరాల్లో ఒకటి ఒరిజినల్ వెంట తేవాలన్నారు. అభ్యర్థులు చెప్పులు మాత్రమే తొడగాలని ఆయన తెలిపారు. బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తోనే ఓఎంఆర్ షీట్ లో పూరించాలని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రాలకు రైటింగ్ ప్యాడ్, వాలెట్, వాచ్, మొబైల్ ఫోన్, ట్యాబ్ లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్, కాలిక్యులేటర్స్ ఏటువంటి ఎలక్ట్రానిక్ పరికరాల అనుమతి లేదన్నారు. అభ్యర్థులు వీటిని పరీక్షా కేంద్రాలకు వెంట తేవద్దని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులను షూస్ తో అనుమతించారని ఆయన అన్నారు. బయోమెట్రిక్ ద్వారా హాజరు ఉంటుంది కాబట్టి, అభ్యర్థులు మెహేంది, ఇంక్, టాటూ లు చేతులకు పెట్టుకోవద్దని కలెక్టర్ సూచించారు. ఓఎంఆర్ షీట్ల పూరణకు పెన్సిల్, ఇంక్ పెన్, జెల్ పెన్ లు వాడవద్దని ఆయన అన్నారు. వైట్ నర్, చాక్ పౌడర్, బ్లేడ్, రబ్బరు లను ఓఎంఆర్ షీట్లపై అప్లై చేయకూడదన్నారు.



హాల్ టికెట్లపై ఉన్న సూచనలు చదువుకొని పూర్తి అవగాహనకు రావాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేస్తామని ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహించే అనుభవం ఇప్పటికే ఉన్న ప్రతి పరీక్ష క్రొత్తగా చేస్తున్నట్లు జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగిన దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని, ఎక్కడా పొరపాటుకు అవకాశం లేకుండా, వ్యక్తిగత శ్రద్ధ తో విజయవంతంగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, అదనపు డిసిపి డా. షబరీష్, డిఆర్వో శిరీష, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా అధికారులు, లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్లై జనింగ్ అధికారులు, పరీక్షాకేంద్రాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

(మొదటి పేజీ తరువాయి)

150 రోజులపాటు జరిగే భారత్ జోడో యాత్ర రఘునాథపాలెం మండలం జింకల తండా గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ గ్రామ యాత్రను ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హారతి ఇచ్చి పాదయాత్రను ముందు నడిపించగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామ యాత్ర అడుగడుగున నీరాజనాల పలుకుతూ కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. యాత్ర రథసారధి ఎండి జావీద్, జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ కు జింకలతండా వాసులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రఘునాథ్ పాలెం గ్రామంలో ప్రజలు అడుగడుగునా నిరాజనం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఎనిమిదేళ్లపాటు ఎక్కడ కూడా అభివృద్ధి చేయకుండా మాటల గారడీతో ప్రజలను మాయ చేస్తూ మభ్యపెడుతున్నారని ఆరోపించారు. అక్కడ కెసిఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటుంటే ఇక్కడ ఖమ్మం జిల్లాలో రాష్ట్రమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభివృద్ధి పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి అంటే మమత కాలేజీ, మమత హాస్పిటల్ చుట్టూ కాదని ఖమ్మం జిల్లా మొత్తాన్ని అభివృద్ధి చేయడమే రాష్ట్ర మంత్రి లక్ష్యంగా ఉండాలని, కానీ ఆయన ఆసుపత్రి చుట్టూ అంగులతో అభివృద్ధి చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర మంత్రి నాలుగు రోడ్లలో నాలుగు పొంటేన్లు పెట్టి ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం బాధాకరమని అన్నారు. నగరానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రఘునాథపాలెం ను కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కనీసం మంచినీళ్ళు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. దళితబంధు అంటూ కొంతమందికి ఇచ్చి రాష్ట్రంలోని దళితులందరి జీవితాలను బాగు చేసినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. గొర్రెలు, చేపలు ఉచితమేందుకని, మీ పిల్లలకు ఉద్యోగాలు ఇస్తే సరిపోతుంది కదా అని వారు ఆరోపించారు.



గ్రీన్ కాలనీలో తమ సమస్యలు చెప్పుకున్న వాసులు జింకల తండా పంచాయితీ శివారు గ్రీన్ కాలనీలో అధిక సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానికులు వారి సమస్యలను ఏకరవు పెట్టుకున్నారు. రోడ్లు లేవని, సక్రమంగా నీళ్ళు రావట్లేదని పలు సమస్యలను వారికి తెలియజేశారు. దీంతో స్పందించిన కాంగ్రెస్ నేత జావిద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హాయంలో సుమారు 300ఇండ్లు ఇచ్చిందని, ఆ ప్రజలకు టీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం వసతులను కల్పించ లేక పోతుందన్నారు. జోడో యాత్ర అయిపోయిన తర్వాత ఈ కాలనీకి వచ్చి తమ సమస్యలన్నీ తెలుసుకొని వెంటనే అధికారులకు వినతి చేసి సమస్యలు పరిష్కరించే అంతవరకు కృషి చేస్తానని హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కరుణాకర్ రెడ్డి, కొట్టెముక్కల నాగేశ్వరావు, బాలాజీ నాయక్, కిలారు రమణ, ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు దామ స్వరూప, ఖమ్మం జిల్లా మహిళా సెక్రెటరీ ఏలూరి రజిని, కావ్య,లాల్ బి, రవి, కరుణాకర్ రెడ్డి, శంకర్ నాయక్, శ్రీశైలం యాదవ్, శంకర్,గౌస్, స్వరూప, రజయ, రెంటాల ప్రసాద్, నర్సింహారావు, కృష్ణ, అంతోటి శివ, తేలపట్ల శ్రీను తదితరులు హాజరయ్యారు.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధువులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించండి
8309315365

# యూటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నాగటి నారాయణ మృతి

● **సంతాపం తెలిపిన సిపిఎం జిల్లా కమిటీ**

**ఖమ్మం, అక్టోబర్ 10(విజయంన్యూస్):** ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు, యూటీఎఫ్ పూర్వ అధ్యక్షులు, టిపిఎ రాష్ట్ర అధ్యక్షులు నాగటి నారాయణ సోమవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఆకస్మిక మృతి చెందారు. ఆయన యూటీఎఫ్ సంఘాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేసి సఫలమైయ్యారు. ఆయన స్వగ్రామం బోనకల్ మండలం పెద బీరవల్లి గ్రామం. ఉపాధ్యాయ నాయకుడుగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ఎందరో ప్రశంసలు అందుకున్నారు. ఎంఎల్ సీ అభ్యర్థిగా ఉపాధ్యాయ నియోజక వర్గంలో పోటీ చేసి ఓడిపోయారు. అయితే నాగటి నారాయణ ఆకస్మిక మరణం మరణించారన్న వార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆయన మృతి కి సంతాపం, కుటుంబానికి సానుభూతిని తెలిపారు.ఆయన ఖమ్మం జిల్లా యూటియఫ్ సెక్రటరీగ పనిచేసారని, రాష్ట్ర పేరెంట్స్ కమిటీ బాధ్యతలు చేపట్టి విద్యారంగంలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైనే పోరాటాలు జరిపి పరిష్కారం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా అక్షరాస్యత ఉద్యమంలో పాల్గొన్నారని, వామపక్ష పార్టీల భావాలు కలిగిన కుటుంబం అని తెలిపారు.ఆయన స్వగ్రామం బోనకల్ మండలం పెద బీరవల్లి గ్రామం అని, ఉపాధ్యాయ నాయకుడుగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఆయన మృతి ప్రజా



ఉద్యమాలకు తీరని లోటని తెలిపారు. వారి మృతికి సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం, కుటుంబానికి సానుభూతిని తెలియ జేశారు.

## ములాయం సింగ్ యాదవ్ మరణం

# దేశంలోని బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు

● **నివాళ్లు అర్పించిన మేకల మల్లిబాబు యాదవ్**

**ఖమ్మం,అక్టోబర్ 10(విజయంన్యూస్):** అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ప్రశ్నించి, దళిత బడుగు బలహీన వర్గాల ను ఏకం చేసి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసి, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఏడుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రిగా పనిచేసిన ములాయం సింగ్ యాదవ్ భారత రాజకీయాలను ప్రభావితం చేసిన ఒక మహాశక్తి నేలకొరిగిందని, దేశ దళిత బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి తెలియజేశారు

తీవ్ర అస్వస్థకు గురై ములాయం సింగ్ యాదవ్ రాత్రి మరణించిన విషయం విధితమే. ఈ సందర్భంగా పండితాపురం గ్రామంలో ములాయం సింగ్ యాదవ్ చిత్రపటానికి మేకల మల్లిబాబు యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం మూడు శాతం ఉన్న అగ్రవర్ణాలు వారుముఖ్యమంత్రిగా పని చేసి దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనంతగా మిగతా కులాల్ని చిన్నచూపు చూస్తున్న తరుణంలో మామూలు బడిపంతులుగా ఉన్న ములా యం సింగ్ యాదవ్ దళిత బడుగు బలహీనవర్గాలని ఏకం చేసి అగ్రవర్ణాలకు ఆనాటి భారత రాజకీయ ఉద్దండులకు వ్యతిరేకంగా పెద్ద పోరాటమే చేసి సొంతంగా పార్టీని పెట్టి తన సత్తా చాటి, ఎంతోమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్ది, దేశానికి ఆదర్శప్రాయంగా నిలిచిపోయారని వారి మరణం, వలన భారతదేశం ఒక పెద్ద దిక్కున కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య, నాగేంద్రబాబు , ఎమ్మార్పీఎస్ మండల



అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాదు,యాదవ సంఘం నాయకులు చింతల పెద్ద వెంకయ్య, అరి పిన్ని అశోక్, మైనార్టీ మండల నాయకులు, షేక్ రబ్బాని పాషా, గౌడ సంఘం నాయకులు పల్లె వెంకట్ రాములు, వడ్డెర సంఘం నాయకులు చల్ల నాగేశ్వరరావు, గుగులోత్ కిషన్, బాదావత్ నాగరాజు, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ సర్కిల్ జంక్షన్ వద్ద కూడలి

# నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 10(విజయంన్యూస్):** ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ జంక్షన్ వద్ద కొనసాగుతున్న కూడలి నిర్మాణ పనులను సోమవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.



గౌతమ్, సీపీ విష్ణు ఎస్. వారియర్ లతో కలిసి పరిశీలించారు. ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని, భద్రతా పరంగా చేపడుతున్న పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా పనులు నిర్వర్తిస్తున్న ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్ కు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, సిపి లు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద చేపట్టాల్సిన పనుల విషయంపై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రజల భద్రతకు ప్రాముఖ్యతనిచ్చి, ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి ఎస్.సి. బోస్, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఏసీపీ రమేష్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, అధికారులు తదితరులు ఉన్నారు. .



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...

**అశ్వాపురం అక్టోబర్ 10 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని మల్లెల మడుగు గ్రామంలో సోమవారం రాత్రి 8 గంటల సమయంలో మణుగూరు నుండి భద్రాచలం వైపుకు తన ద్విచక్ర వాహనంపై వెళు తున్న సున్నం బాబురావు (25) సంవత్సరాలు అనే వ్యక్తి మణుగూరు మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఈ వ్యక్తి అదే గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడన్నారు. సోమవారం రాత్రి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా మణుగూరు నుండి భద్రాచలం వైపు వెళుతుండగా మార్గం మధ్యలో అతివేగంగా వెళుతుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మొండికుంట నుండి వయ ఇరవండి మీదుగా ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు నిర్మించారు కానీ రోడ్లపై ప్రమాద మలుపుల వద్ద ప్రమాద హెచ్చరికలు లేని కారణంగా రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు అంటున్నారన్నారు. జరిగిన ప్రమాద విషయం తెలుసుకున్న అశ్వాపురం ఎస్ఐ సముద్రాల జితేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ములాయం మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ రవిచంద్ర

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రముఖ సోషలిస్టు నాయకులు రామ్ మనోహర్ లోహియా, స్వాతంత్ర్య సమరయోధులు జయప్రకాష్ నారాయణ్ వంటి గొప్ప జాతీయ నాయకుల అడుగు జాడల్లో నడిచారని, ముఖ్యమంత్రి గా,ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ములాయంసింగ్ యాదవ్ కుమారుడు, ఎంపీ అఖిలేషుకు,వారి కుటుంబ సభ్యులకు రవిచంద్ర తన సంతాప సందేశంలో ప్రగాఢ సంతాపం,సానుభూతిని తెలియజేశారు.ములాయం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ములాయం మృతికి

# ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం, అక్టోబర్ 10:** సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సామాజిక జాతీయ నేత ములాయం సింగ్ యాదవ్ మరణం పట్ల టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తీవ్ర విచారం, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన మృతితో భారత్ రాజకీయాల్లో ఒక శకం ముగిసిందన్నారు. యూపీ, దేశ రాజకీయాల్లో ములాయం సింగ్ యాదవ్ కు ఒక ప్రత్యేక స్థానముందని అన్నారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని, తన జీవితకాలం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు. తామిద్దరం పార్లమెంట్లో ఎన్నో సందర్భాల్లో ప్రత్యేకించి, పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడుకునే వారమని, చర్చించుకునే వారమని అన్నారు. ఆయనతో ఉన్న సన్నిహిత సంబంధం ఆయన చనిపోయేంత వరకు అలాగే కొనసాగిందన్నారు. రక్షణ మంత్రిగా భారత్ కు ఎంతో సేవా చేశారని అన్నారు. పార్లమెంట్ చర్చల్లో ఆయన ప్రమేయం



అంతర్ దృష్టితో, దేశ ప్రయోజన హితంగా ఉండేదని నామ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులకు మనో ధైర్యం ప్రసాదించాలన్నారు. దాదాపు ఆరు దశాబ్దాల ఆయన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. పేద రైతు కుటుంబంలో పుట్టి,రాజకీయంగా ఎంతో ఎత్తు ఎదిగారని కొనియాడారు. ఒకానొక సందర్భంలో ప్రధాని అయ్యే అవకాశంఎ అత్యంత దగ్గరగా వచ్చిందని ఎంపీ నామ పేర్కొన్నారు.



# ఉత్తమ సర్పంచ్‌కు ఘన సన్మానం

- స్వచ్ఛభారత్ మిషన్ ఉత్తమ పంచాయతీగా నూకలంపాడు
- సర్పంచ్‌ను సన్మానించి అభినందించిన మంత్రి, కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 10(విజయంన్యూస్):** స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ్) ఓడీఎఫ్ ప్లాన్ ఉత్తమ పంచాయతీలకు నిర్వహించిన జాతీయ షార్ట్ ఫిలిం కాంపిటీషన్ లో ఖమ్మం జిల్లా , ఏన్కూరు మండలం, నూకలంపాడు గ్రామపంచాయితీ ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలిచింది. పంచాయతీలకు లఘు చిత్రాలను ఏర్పాటు చేయగా, "ఆదర్శ గ్రామము: నూకలంపాడు" జాతీయ స్థాయిలో రెండవ ఉత్తమ లఘు చిత్రము గా ఎంపికైంది. ఈ నెల 2న న్యూ ఢిల్లీ లో జరిగిన జాతీయ స్వచ్ఛతా దివస్ వేడుకలలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ఈ అవార్డు ను నూకలంపాడు గ్రామపంచాయితీ సర్పంచ్ ఇంజం శేషగిరిరావుకి అందజేసారు. ఈ కార్య్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.నాగరాజు, జిల్లా స్వచ్ఛ్ భారత్ కన్సల్టెంట్స్ నెల్లూరి అనూప్ & మహ్మద్



జక్రియా పాల్గొని అవార్డు అందుకున్నారు. ఈ సందర్భముగా సోమవారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ గౌతమ్ ని, అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) స్నేహాలత మొగిలిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంజం శేషగిరి రావుని రవాణా శాఖ మంత్రిఅజయ్ కుమార్ శాలువామెమోంటో తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వి.వి. అప్పారావు, డీఆర్డీఏ పీడీ విద్యా చందన, డీపీవో హరి ప్రసాద్ చల్లా స్వచ్ఛ్ భారత్ కన్సల్టెంట్స్ నెల్లూరి అనూప్, మహ్మద్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల నిధులపై సమాచారాన్ని కోరిన బీజేపీ పార్టీ కల్లూరు మండల శాఖ

**కల్లూరు అక్టోబర్ 10 (విజయం న్యూస్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ పిలుపుమేరకు, నల్లు ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా,అన్ని మండలా లకు, గ్రామ పంచాయతీలకు, వ్యవసాయ శాఖకు వచ్చినటువంటి నిధులపై సమాచారాన్ని కోరుతూ.. దరఖాస్తులు చేశారు.ఈ సమాచార దరఖాస్తులు కల్లూరు మండలంలోని చిన్నకో రుకోండి పంచాయతీ సెక్రటరీకి,గ్రామ పంచా యతీలకు సోమవారం నాడు జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అమ్మానమంచి కృష్ణమో హన్ ఆధ్వర్యంలో సమాచారం కొరకు దరఖా స్తు చేయటం జరిగింది.2014,15 ఆర్థిక సంవ త్సరం గ్రామపంచాయతీ ఏర్పడిన నాటి నుం డి జూన్ 30 -2022 వరకు కేంద్ర ఆర్థిక సంఘం13,14,15 సంవత్సరాల ఫైనాన్స్ కమిషన్ విడుదల చేసిన మొత్తం నిధులు సంవత్సరం వారిగా పంపించే విషయమై అప్పటినుండి పంచాయితీలలో



చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు గ్రామపంచాయతీ కి వివిధ పన్నుల రూపంలో వచ్చిన మొత్తం ఆదాయం సంవత్సరాల వారిగా,వచ్చిన నిధులు చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు చేసిన తీర్మానం కాపీలు హాజరు పట్టిలు, సర్టిఫైడ్ కాపీలు, ఇంటింటికి నల్ల కలెక్షన్ల లబ్ధిదారుల జాబితా,మిషన్ భగీరథ పథకం కింద ఇంటిం టికి నల్ల కలెక్షన్ పథకం ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారుల జాబితా, తదితర అంశాలపై సమాచారాన్ని కోరుతూ దరఖాస్తు చేయటం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అమ్మాన మంచి కృష్ణమోహన్, సత్తుపల్లి సోషల్ మీడి యాకో-కన్వినర్ రేడ్డి వినయ్, సుంకర ఉపేంద్ర పాల్గొన్నారు.

# మునుగోడులో ఎమ్మెల్సీల ముమ్మర ప్రచారం

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 10(విజయంన్యూస్):** మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతామధుసూదన్ ,రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ విజయాన్ని కాంకిస్తూ వారు ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం నిర్వహించిన సమావేశానికి హాజరై ప్రభుత్వం చేపట్టిన అభివద్ది పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ప్రజల సంక్షేమాభివద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకం అందని ఇళ్లంటూ లేదని, సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. ఉప ఎన్నిక ద్వారా మునుగోడు మరింతగా అభివద్ది చేసుకునే సదావకాశం వచ్చిందని, టీఆర్ఎస్ ను గెలిపించి సీఎం కేసీఆర్ కు గిఫ్ట్ గా ఇస్తే ఇన్నాళ్లు అగిన అభివద్ది తిరిగి సాధించుకోవచ్చన్నారు. రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీ మారారని, ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ లో ఉన్న ఎమ్మెల్యేలే దిక్కులేక పార్టీలు మారుతున్నారని, ఆ పార్టీకి ఓట్లువేసిన ఫలితం లేదన్నారు. బీజేపీకి ఓటేస్తే దేశాన్నే అమ్మేస్తున్న నరేంద్రమోడీ, ఇక్కడ గెలిస్తే రాష్ట్రాన్ని కూడా అమ్మకానికి పెడతారని అన్నారు. బంగారు తెలంగాణే లక్ష్యంగా అడుగులేస్తున్న సీఎం కేసీఆర్ కు మద్దతుగా ప్రజలందరు నిలబడి మునుగోడు ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో విజయం సాధించే విధంగా క్రుషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం లోని వడ్డెర కులస్తుల న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు కోరగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లితో మాట్లాడి ఒక్క వారం లో మీటింగ్ ఏర్పాటు చేసి, సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేరంగుల బ్రహ్మం, శివరాత్రి అయిలమల్లు, నర్రా ఎల్లయ్య ,తురక వీరబాబు, ఒంటి పులి శ్రీను, ఉత్తర్ మారయ్య , వరికుప్పల ముత్యాలు, పల్లపు నారాయణ ,గండికోట హరికృష్ణ, వరికుప్పల శ్రీను లు పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారి పరామర్శించిన ఎమ్మెల్సీ**



మునుగోడు మండలం, కొంపల్లి గ్రామంకు చెందిన జీడిమడ్ల వంశీ ఇటీవలే బైక్ యాక్సిడెంట్ కి గురై ఆసుపత్రిలో చికిత్సపొందుతుండగా కొంపల్లి ఎంపీటీసీ పరిధి మునుగోడు ఎలక్షన్ ఇన్చార్జి, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పరామర్శించారు. ఆసుపత్రిలో చికత్స పొందుతున్న వంశీని చూసి చలించిపోయారు. అప్పటినుండి వంశీ యొక్క ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ నందు పర్యవేక్షిస్తూ ట్రీట్మెంట్ కావాల్సిన ఐదు లక్షల రూపాయలను ఎల్ వో సి ద్వారా మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు.

# పోడు భూముల సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి

- కొణిజర్ల మండలం తుమ్మలపల్లిలో పోడు భూముల సర్వేను పరిశీలించిన కలెక్టర్

**కొణిజర్ల/ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 10(విజయంన్యూస్):** పోడు భూముల సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి, పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కొనిజర్ల మండలం తుమ్మలపల్లిలో పోడు భూముల సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో తణిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వే ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, రైతులు తమ వద్ద ఉన్న ఆధారాలతో అధికారులకు సహకరించాలని అన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తదనుగుణంగా అధికారులు సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గతంలో 2008 నుండి ఇప్పటి వరకు 13276 దరఖాస్తులు, 35766.51 ఎకరాలకు సంబంధించి రాగా, 6143 దరఖాస్తుదారులకు 17861.43 ఎకరాలు ఆర్వోఎస్ఆర్ పట్టాలు అందజేశామన్నారు. ప్రస్తుతం క్రొత్తగా జిల్లా వ్యాప్తంగా 94 గ్రామ పంచాయతీలకు సంబంధించి, 132 అవాసాలకుగాను 18295 దరఖాస్తులు 42409.04 ఎకరాలకు సంబంధించి వచ్చాయన్నారు. సర్వే, క్షేత్ర పరిశీలనకు 48 టీములు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 600 మంది పైచిలుకు భూముల సర్వే పూర్తి చేశామన్నారు. గ్రామ పంచాయతీని ఒక యూనిట్ గా తీసుకొని, ప్రతి ఆవాసంలో



గ్రామసభ నిర్వహించుతున్నట్లు తెలిపారు. అటవీ, రెవిన్యూ, పోలీస్ శాఖలు గ్రూప్ కౌన్సిలింగ్లు చేపట్టి, దరఖాస్తుదారులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కొనిజర్ల ఎం.పి.డి.ఓ. కార్యాలయంలో అధికారులతో మండల పరిధిలో సర్వే ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. సర్వేలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సర్వే బృందానికి పలు సూచనలు చేసారు. కలెక్టర్ పర్యటనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, జిల్లా ఆటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఎడ్జివో ప్రకాశరావు , ఎంపిడిఓ రమాదేవి, తహసీల్దార్ సైదులు, ఎఆర్వో రాధిక, తుమ్మలపల్లి సర్పంచ్ రేణుక, ఎంపిటిసి వెంకటరమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములాయం మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం..

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 10(విజయంన్యూస్):** సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ గారి మృతి పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒక ప్రకటన ద్వారా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీనియర్ నాయకులు, మాజి ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతి వార్త తనను ఎంతో కలచి వేసిందని చెప్పారు. మూడు సార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారని, ఎనలేని సేవలు అందించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ములాయం మృతితో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

**మూలాయం సింగ్ మృతి పట్ల సీఎల్పీ నేత భట్టి సంతాపం**

సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకులు, ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎంపీ ములాయం సింగ్ యాదవ్ అకాల మరణం పట్ల తెలంగాణ కాంగ్రెస్ శాసనసభక్ష నేత మల్లు భట్టి విక్రమార్క సంతాపం వ్యక్తం చేశారు.

ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ములాయం మరణం పట్ల ఆయన కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. ఆయన మరణం దేశ ప్రజలకు తీరని లోటు అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మూలయం సింగ్ పాటుపడ్డారని తెలిపారు. 1989, 1991, 2003-07 మధ్య కాలంలో మూడుసార్లు ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. 1996 నుంచి 98 మధ్యకాలంలో ఆయన దేశ రక్షణ శాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. సుదీర్ఘ కాలంపాటు ప్రజా జీవితం లో ఉన్న ప్రజా నాయకుడు ములాయం సింగ్ 1974 నుంచి 2007 మధ్య కాలంలో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడం ప్రజా ఆదరణకు నిదర్శనం అన్నారు.



## పప్పుల భద్రయ్యకు విప్లవ జోహార్లు

**తిరుమలాయపాలెం, అక్టోబర్10 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం సోమవారం పిండిప్రోలు గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకుడు స్వాతంత్ర సమరయోధుడు సాయుధ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పప్పుల భద్రయ్య, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఖమ్మం నగరంలోని కిమ్స్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకొన్నాడు ఈ క్రమంలో భద్రయ్య వయసు 95 సంవత్సరాలు ఉండడంతో కిమ్స్ హాస్పిటల్ వైద్యులు ఎంతో ప్రయత్నించినా ఆయన వయసు రీత్యా వైద్యానికి సహకరించకపోవడంతో సుమారు వారం రోజులు మృత్యువుతో పోరాడి సోమవారం తెల్లవారుజామున చివరి శ్వాస విడిచాడు భద్రయ్య భౌతికయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రమేష్, భద్రయ్య, భౌతికయంపై ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆశయాలు కొనసాగిస్తామని నినాదాలు చేశారు అనంతరం నున్న నాగేశ్వరావు, మాట్లాడుతూ పోరాటాల చరిత్ర కలిగిన పిండిప్రోలు గ్రామంలోని పప్పుల జమాలయ, తిరుపమ్మ, దంపతులకు ఏడుగురు సంతానం కాగా వారిలో భద్రయ్య, రెండో కుమారుడు భద్రయ్య, తిరుపమ్మ దంపతులకు ఐదుగురు సంతానం కలరు దానిలో పెద్ద కుమారుడు సీనియర్ పాత్రికేయులు పప్పల శ్రీను, చిన్న కుమారుడు సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షుడు పప్పుల ఉపేందర్, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. పప్పుల భద్రయ్య చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లకు వ్యతిరేకంగా ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితం గడిపి వ్యక్తి పప్పుల భద్రయ్య భౌతికకాయాన్ని నివాళు లర్పించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, పద్మనాభల సుధాకర్, స్వతంత్ర సమరయోధుడు రామయ్య, ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ రాజేశ్వరి, ఏపీవో నరసింహారావు, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, అంగిరేకుల నరసయ్య, కాంపాటి బాబురావు, యుటిఎఫ్ జిల్లా నాయకులు దొండేటి శ్రీనివాస్ రావు, సర్పంచులు ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు, జోగులపాడు సర్పంచి నల్లబెల్లి లింగన్న, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సామ శ్రీనివాసరెడ్డి, న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, వీరస్వామి, ప్రజా పంథా మండల కార్యదర్శి కమ్మ కోమటి నాగేశ్వరావు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు అశోక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉన్నం రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్ని బోయిన రమేష్, కొలిచలం శ్రీనివాస్, ఆలేటి రాములు, సిపిఎం మహిళా జిల్లా నాయకురాలు మాచర్ల పద్మ, రామనబోయిన రవి, చల్ల వెంకటేశ్వర్లు, పిట్టల పాపారావు, తదితరులు నివాళులర్పించారు.

## మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

- **జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో**

**బూర్గంపహాడ్,అక్టోబర్ 10(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పాడు మండల కేంద్రంలో ని స్థానిక ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో మొహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ సారపాక ఆధ్వర్యంలో తలపెట్టిన మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర రాష్ట్రవ్యాప్త పరిచయ కార్యక్రమంలో భాగంగా,మహనీయులు మహమ్మద్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను బూర్గంపహాడ్ మండలంలోని వివిధ రాజకీయ ప్రముఖులకు మరియు బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ కి బహుకరించడం జరిగింది.



ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ మాట్లాడుతూ మహనీయులు మహమ్మద్ జీవితం సమస్త మానవ సమాజానికి ఆదర్శ ప్రాయమని,ప్రతి ఒక్కరూ ప్రవక్త జీవిత చరిత్ర చదివి స్ఫూర్తి పొందవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ సారపాక యూనిట్ అధ్యక్షులు జహీర్ భాషా,సభ్యులు ఇషాక్, సైదుద్దీన్, ఇబ్రహీం, సలీం,బూర్గంపహాడ్ పట్టణ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షులు సోహైల్ పాషా తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్ శేషగిరిరావుకు పొంగులేటి సన్మానం

- **రాష్ట్రపతి అవార్డు అందుకున్నందుకు అభినందన**

**ఖమ్మంప్రతినిధి,అక్టోబర్ 10(విజయంన్యూస్):** జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న ఏన్కూరు మండలం నూకలంపాడు గ్రామ సర్పంచ్ ఇంజం శేషగిరిరావును తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి జాతీయస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీగా నిలపడం రాష్ట్రానికే కాకుండా దేశానికే గర్వకారణమని ఈ సందర్భంగా పొంగులేటి పేర్కొన్నారు.

**-ఆలయ నిర్మాణానికి రూ. 50వేల విరాళం ...**

నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమన్ టెంపుల్ కు రూ. 50వేల విరాళాన్ని పొంగులేటి అందజేశారు. పాలేరు నియోజకవర్గ నాయకులు డీఎల్ డీఏ ఛైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ పతాని నాగయ్య, చావా శివరామకృష్ణ, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘుల సమక్షంలో ఈ మొత్తాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు.

**రాజకీయ దిగ్గజం ములాయం: మాజీ ఎంపీ పొంగులేటి**

**-ఆయన మృతి యావత్తు దేశానికి తీరనిలోటు**

ఖమ్మం: రాజకీయ దిగ్గజం... సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు... ఉత్తర్ ప్రదేశ్ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్ మృతిపట్ల తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశంలోనే ప్రముఖ రాజకీయ దిగ్గజాలలో ములాయం ముందువరుసలో ఉంటారని తెలిపారు. అలాంటి రాజకీయ చాణుక్యుడి మరణం యావత్తు దేశానికే







తీరనిలోటని పేర్కొన్నారు. శాసన సభ్యుడిగా, లోక్ సభ సభ్యుడిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా రాజకీయాల్లో ములాయంకు అపారమైన అనుభవం ఉందన్నారు. అలాంటి రాజకీయ యోధుడిని కోల్పోవడం నిజంగా బాధకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఈ సందర్భంగా పొంగులేటి తెలిపారు.

**ముదిగొండలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన**

ముదిగొండ: తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ముదిగొండ మండలంలో



పర్యటించారు. పర్యటనలో భాగంగా న్యూ లక్ష్మిపురం, మల్లన్నపాలెం, అమ్మపేట, వల్లాపురం, ముదిగొండ, మేడేపల్లి, యడవెల్లి, యడవెల్లి లక్ష్మిపురం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో జరిగిన శుభ, అశుభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను ఓదార్చి ఆర్థికసాయాలను అందజేశారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన వారిని, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా పలు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.'

## మండలంలో పలుచోట్ల శ్రీమంతం కార్యక్రమాలు

**అశ్వాపురం, అక్టోబర్ 10, (విజయం న్యూస్):** మండలం లోని మొండి కుంట, మల్లెలమడుగు, తుమ్మలచెరువు, రామవరం గ్రామాల్లోని అంగ న్వాడి స్కూల్ల వద్ద సోమవారం శ్రీమంత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొండికుంట సర్పంచ్ మరి మల్లారెడ్డి ఉప సర్పంచ్ మేడవరపు సుధీర్ ,తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత పాల్గొని పాలు, పండ్లు, బ్రెడ్, పోషిక ఆహార పదార్థాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## రైతులకు రుణాల చెల్లింపులో కొండాయిగూడెం సొసైటీ ఆదర్శం

**కామేపల్లి అక్టోబర్ 10 (విజయం న్యూస్):** కామేపల్లి మండలం కొండాయిగూడెం సొసైటీ పరిధిలోని 412 మంది రైతులకు రూ.66 లక్షల రుణాలను అందజేసి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం సొసైటీ కార్యాలయంలో విలేకరులతో కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షుడు ధనియాకుల హనుమంతరావు మాట్లాడుతూ అదనపు రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు తిరిగి రుణాలను అందిస్తున్నామని, సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు, యంత్ర పరికరాలు, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని తెలిపారు. రైతులకు అందించిన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, సంఘ అభివృద్ధి కి రైతులు సహకరించాలన్నారు.





## త్రాగునీటి కోసం గ్రామస్తుల ఆందోళన

**ఏన్కూరు, అక్టోబర్ 10(విజయం న్యూస్):** మండల పరిధిలోని ఎర్రబోడుతండా గ్రామంలో తాగునీటి కోసం గ్రామస్తులు సోమవారం వాటర్ ట్యాంక్ దగ్గర ఆందోళన చేశారు. గత 15 రోజుల నుంచి త్రాగునీరు కోసం గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారని, సర్పంచ్ పట్టించుకోవడం లేదని అన్నారు. సర్పంచ్ వైఖరికి నిరసనగా ఉపసర్పంచ్ భూక్య శ్రీనుతో పాటు పలువురు వార్డు సభ్యులు తమ పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. మండల అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు.

## పేద విద్యార్థి చదువుకు గ్రామస్తుల చేయూత

**ఏన్కూరు, అక్టోబర్ 10(విజయం న్యూస్):** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఓ పేద విద్యార్థిని చదువుకు ఆ గ్రామానికి చెందిన పలువురు చేయూతనిచ్చారు. ఆ గ్రామానికి చెందిన గొంది కృష్ణది నిరుపేద కుటుంబం. ఇద్దరు అమ్మాయిలను చదివించటం భారంగా మారింది. పెద్ద అమ్మాయి ఇంటర్ చదువు కోసం ఖమ్మంలోని సివి రామన్ కళాశాల వారిని గ్రామస్తులు సంప్రదించి,




విద్యార్థిని పూజిత తల్లిదండ్రుల గురించి తెలియజేసి, విద్యార్థిని చదువు బాధ్యత గ్రామస్తులు తీసుకున్నారు. ఈ మేరకు మోతుకూరి వెంకటేశ్వరరావు, సిరిపురపు సంపత్ కుమార్, సిరిపురపు మోహన్ రావు, సిరిపురపు రామారావు, కొనకంచి రామకృష్ణ, గొంది శ్రీను, తదితరులు కళాశాల యాజమాన్యానికి లక్ష రూపాయలు వితరణగా అందజేశారు.

# రిలే నిరాహార దీక్షలను విరమించిన జేఏసీ

- సిడబ్ల్యుసి,ఏపీ అధ్యయన కమిటీ నియామకంతో ఈ నిర్ణయం తీసుకున్న జేఏసీ

**బూర్గంపహాడ్, అక్టోబర్ 10(విజయం న్యూస్):** సిడబ్ల్యూసి,ఏపీ సంయుక్త ఆధ్వర్యంలో పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై అధ్యయనానికి కమిటీ నియామకానికి కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ అంగీకరించినందుకు స్వాగతిస్తూ జేఏసీ ఆధ్వర్యంలో 53 రోజులుగ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గ్రామ పెద్దలు డాక్టర్ చెన్నం సత్యనారాయణ,భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి చేతుల మీదుగా నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ పెద్దలు డాక్టర్ చెన్నం సత్యనారాయణ మాట్లాడుతూ అకుంఠిత ధీక్ష పట్టుదలతో 53రోజులు రిలే నిరాహార దీక్షలు చేసిన జేఏసీ కమిటీని అభినందించి వారి చేపట్టిన రిలే నిరాహార దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింప చేసి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన భద్రాద్రి పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ 53 రోజులుగా మండల కేంద్రంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని ప్రజాప్రతినిధులు సందర్శించకపోవడం విచారకరమని ఎద్దేవా చేశారు భవిష్యత్తులో వారు భద్రాచలం శ్రీరాముని యొక్క ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు భవిష్యత్తులో జేఏసీ తరఫున చేపట్టబోవు నిరసన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ సమస్యను భద్రాద్రి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గవర్నరు తమిళ సై దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జేఏసీ కన్వీనర్ కె.వి రమణ మాట్లాడుతూ నేటితో 53 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో సిడబ్ల్యుసి మరియు ఏపీ సంయుక్తంగా అధ్యయన కమిటీ నియమిస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు బూర్గంపహాడ్ మండల కేంద్రంలో అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగిన ఉద్యమ పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుందని తెలియజేశారు



బూర్గంపాడు మండలంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి "2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ %డ%ఆర్ పరిహారం" ప్రకటించాలని మా నినాదం త్వరలో నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు మా జీవితకాలంలో 53 రోజులు జన్మనిచ్చిన ఊరి కోసం త్యాగం చేసి నా ఊరి గ్రామం యొక్క రుణాన్ని తీర్చుకున్నారని గర్వంగా ఉద్వేగబరితంగా చెప్పుకొచ్చారు.ఇప్పటివరకు ఎంతో సహాయ సహకారాలు అందించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, గ్రామ పెద్దలు, మహిళలు, హిందూ-ముస్లిం సంఘపెద్దలు,వర్తక సంఘం, ఎమ్మార్పీఎస్, టి.ఆర్.ఎస్, సిపిఎం,సిపిఐ,కాంగ్రెస్ ఐ, బిఎస్పి,బిజెపి,టీజేఎస్, వైయస్సార్ టిపి,టిడిపి తదితర రాజకీయ పార్టీ నాయకులకు, పాటలు పాడి అలరించిన కాటూరి రాము కళాబృందానికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ జెడ్పీటీసీ సభ్యులు చన్నం సూర్య ప్రసాద్,భూపల్లి నరసింహారావు,సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం,వర్తక సంఘం అధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు గూడూరు వెంకన్న,జేఏసీ ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, మహిళా ఇంచార్జి కుంజ వెంకటరమణ,సభ్యులు ఎస్కె గౌస్య బేగం,పోలుకొండ ప్రభాకర్,రాయల వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దేపంగి రమణయ్య,ఎస్కె దస్తగిరి,ఎస్కె నసీరుద్దీన్, మహిసాక్షి రామసీత, కనసాని పావని బుయన ఆదెమ్మ,పుట్టి చంద్రకళ,పుట్టి ఈశ్వరమ్మ, బయ్యా రాము,బర్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన కార్మికులకు సత్కారం...

**మణుగూరు రూరల్ అక్టోబర్ 10 (విజయం న్యూస్):** సింగరేణి కాలేజ్ ఏరియా ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మహమ్మదీయ మజీద్ కమిటీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో



ఏరియాలో వివిధ గనులు డిపార్ట్మెంట్లలో సింగరేణి ఉద్యోగులుగా పనిచేసి పదవీ విరమణ చేసిన సయ్యద్ మోహినుద్దీన్ మహమ్మద్ రఫీ షేక్ యాకుబ్ అలీ జూనియర్ అసిస్టెంట్ జాఫర్ ఇద్రీస్ మహమ్మద్ లను శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు చేసిన సేవలను మరియు సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సామాజిక సేవా కార్యక్రమాలకు అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. వారి విశ్రాంతి జీవితం ఆనందమయం కావాలని ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆ భగవంతుడు వారిని వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆకాంక్షిస్తూ వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సింగరేణి ముస్లిమ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మహమ్మదీయ మజీద్ కమిటీ సభ్యులు సభ్యులు షేక్ అబ్దుల్ రవూఫ్, ఎండి అమీన్, ఎండి హబీబ్, మహమ్మద్ షాబుద్దీన్, కలీం పాషా, అమానుల్లా,ఎండీ షబ్బీర్ పాషా, అన్వర్ బేగ్, యూసఫ్, గఫార్ ,పర్వేజ్, నూర్ అహ్మద్ ఎం డి ఎస్ బాబా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వే త్వరగా పూర్తి చేయాలి

**అశ్వాపురం అక్టోబర్ 10 (విజయం న్యూస్):** అశ్వాపురం మండలం లోని మొండికుంట, మల్లెల మడుగు గ్రామపంచాయతీ లలో జరుగుతున్నటువంటి పోడు భూముల సర్వే కార్యక్రమంలో సోమవారం ఐటీడీఏ పీవో గౌతమ్ పొట్రు పాల్గొని సర్వేను ,సర్వే రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సర్వేను త్వరిత గతిన పూర్తి చేయాలని, లబ్ధిదారులందరికీ న్యాయం చేయాలని ఆదేశించారు. సర్వేలో ఎటువంటి అవకతవకలు జరగకూడదని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, ఎంపీడీవో వరప్రసాద్, భూక్య శ్రీనివాస్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ డి టి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేడ వరపు సుధీర్, కార్యదర్శి సైదులు, ఏ పి ఓ సూరం సీతారామయ్య, ఎఫ్ బి ఓ రమేష్, ఎఫ్ ఆర్ సి కమిటీ చైర్మన్ కొమరం నరసింహారావు, కార్యదర్శి తెల్లం లాలయ్య పోడు భూముల రైతులు తదితరులు పాల్గొన్నారు.





## మా వీఆర్ఏల సమస్యలని

# పట్టించుకోరా: సీఎం సార్

**అశ్వాపురం ,అక్టోబర్ 10 ,(విజయం న్యూస్):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కొనసాగిస్తున్న సమ్మె 78వ రోజుకి చేరుకుంది. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలోకి రెవెన్యూ సిబ్బందిని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యాలయంలోనికి వెళ్లకుండా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏ లకు ఇచ్చిన మాటను , నిలబెట్టుకొని తమ న్యాయమైన సమస్యలు తీర్చాలని అన్నారు. గత ఎన్నో రోజులుగా కొనసాగుతున్న ఈ సమ్మె వలన మాకు ఉపాధి లేకపోవడంతో మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయి అని వారి ఆవేదన సీఎం సారు ఆలోచించి మా సమస్యలకు పరిష్కారం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు, నాగయ్య, తుర్రం వెంకట్, కాల్వ శేఖర్, రెడ్డి నంసింహారావు, హరీష్ ప్రదీప్, రాజ్ కుమార్, భాస్కర్, కర్ణమ్మ, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన పోలీస్‌లు

- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆదేశాల మేరకు**

**బూర్గంపహాడ్, అక్టోబర్10(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామమైన చెరువు సింగారం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు పాల్వంచ డిఎస్పీ సత్యనారాయణ పాల్వంచ సీఐ నాగరాజు బూర్గంపాడు ఎస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో మొరంపల్లి పి హెచ్ సి డాక్టర్ స్పందన,వారి బృందం చెరువు సింగారం లోని సుమారు 200 మంది ఆదివాసి గిరిజనులకు ఉచిత వైద్యం అందించి వారికి కావలసిన మందులను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పాల్వంచ సిఐ నాగరాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉంటూ వైద్యానికి ఇబ్బంది పడుతూ ఉంటారని మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ




డాక్టర్ వినీత్ జి మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని చెరువు సింగారం ఆదివాసి గిరిజన లందరూ హాజరై ఈ ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకున్నందుకు చాలా సంతోషం అన్నారు అదేవిధంగా మీకు భద్రాద్రి జిల్లా పోలీస్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని విద్య వైద్యం నీటి సరఫరా అన్ని రంగాల్లో మీకు సహాయం చేయడానికి భద్రాద్రి పోలీస్ ముందు ఉంటుందని హామీ ఇచ్చినారు అదేవిధంగా యువత చెడు మార్గంలో నడవదని ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చి మిమ్మల్ని ఇబ్బంది పెట్టినట్టయితే వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచన ఇచ్చినారు. ఈ సందర్భంగా చెరువు సింగారం ఆదివాసీ గిరిజనలందరూ ఇంత మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసినటువంటి జిల్లా పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు





# కల్లూరు పట్టణంలో ఉచిత చేప పిల్లల పంపిణీ

- **పోషక విలువలు కలిగిన శీలావతి,కట్ల,మ్రిగా ల..జల పుష్పాలను పంపిణీ చేసిన రై.స.స.. కన్వీనర్ లక్కినేని రఘు**
- **కార్యక్రమంలో పాల్గొన్న...ఉన్నతాధికారులు**

**కల్లూరు అక్టోబర్ 10(విజయం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఆక్వారంగాన్ని అభివృద్ధి చేసి దేశంలోనే తెలంగాణని మొదటి స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తూ మేలు రకాల చేపలను ఈ ప్రాంత వాతావరణముకి అనుకూలంగా తక్కువ సమయంలో ఒక కిలో లేదా అంతకు మించి బరువును పెరిగే శీలావతి,కట్ల,మ్రిగాల చేపలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అని రైతు సమన్వయ సమితి కన్వీనర్ లక్కినేని రఘు తెలిపారు. సోమవారం కల్లూరు పట్టణంలో పెద్ద చెరువు దగ్గర ఏర్పాటు చేసినటువంటి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చేప పిల్లలను చెరువులో వదలటం జరిగింది .మత్స్యశాఖ ఏడిఎఫ్ ఆంజనేయులు మాట్లాడుతూ!! పౌష్టికాహారంలో చేపలూ ఓ భాగం.



పోషక విలువలే కాకుండా ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్ వీటిలో అధికంగా ఉంటాయి. ప్రజల్లో ఈ విష యంపై అవగాహన పెరగడం- ఆక్వారంగం ఊపందుకునేందుకు కొంతవరకు దోహదప డింది. తెలంగాణలో మంచినీటి వనరులు, నైపుణ్యం గల మత్స్యకారులకి ఆక్వా రంగం ప్రగతిలో కీలకపాత్ర ఆక్వా ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో రెండోస్థానం. ఆహార వినియోగంలో పదో స్థానంలో ఉన్నదని అన్నారు. మార్కె టింగ్ శాఖతో సమన్వయం తరచూ ఆక్వా మేళాలు నిర్వహించడం వల్ల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది అన్నారు. కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న నాలుగు చెర్వులుకు కలిపి7.34 లక్షల రూపాయలు వ్యయంతో మూడు రకాల 6.25లక్షలు చేప పిల్లల వదలడం జరిగిందని వీటి విలువ ఒక్కో చేప పిల్ల ఖరీదు1.17 పైసలు వెచ్చించి కొనుగోలు చేయడం జరిగిందని ఇందులో నాణ్యత మరియు చేపల సంఖ్య తక్కువగా ఉండకుండా రెండు పద్ధతులలో గుణించడం జరుగుతుందని ఒకటి యంత్రం పరికరం ద్వారా మరియు ఒక కేజీ లో ఎన్ని చేపలు వస్తాయి దానిని ప్రామాణికంగా తీసుకొని అమలు చేయడం జరుగుతుందని ఇందులో ఒక్కోచేప 80మి.మి నుండి 100 మిమి సైజు ఉన్న పిల్లలను మాత్రమే ఇవ్వడం జరుగుతుం దని మండల కమిటీ,సొసైటీ ఆధ్వర్యంలో సభ్యుల నిర్ణయం తీసుకుని వదలడం జరుగు తుందని అన్నారు. కమిటీ సభ్యుల సంతృప్తి చెందిన అనంతరం సంతకం తీసుకోవడం జరుగుతుందని. కొన్ని తక్కువ సైజ్ చేప పిల్లల ను 35 నుండి 40 ఎం.ఎం. సైజ్ లను ఎంపిడి ఓ కార్యాలయంలో ప్రత్యేకంగా అందరి సమ క్షంలో ఇస్తారు అని దీనికి ఎఫ్.డీ.ఓ ఆధ్వర్యం లో సిబ్బంది,సర్పంచ్ ల ఆధ్వర్యంలో కప్ ద్వారా లెక్క వేస్తారు. చేప పెదాల నుండి తోక చివరి వరకు కొలతను ప్రమాణికంగా. మత్స్య కారులు ముందుగానే చెక్ చేసుకోవాలి అని సరిచూసుకుని తర్వాత సర్టిఫికెట్ మీద సంతకాలు తీసుకుంటారు. విత్తన చేప పిల్లలు మన దగ్గరకు చేరిన పిల్లలే లెక్కలోకి వస్తాయి. తక్కువైన లేదా మిగిలిన పిల్లలు మరోసారి పంపిస్తారు. ఎటువంటి తేడా లేకుండా అందరి సంక్షంలో పర్యవేక్షించి పంపిణీ చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబ్జీ ప్రసాద్,ఎంపిడిఓ మహాలక్ష్మి,ఎఫ్.డీ.ఓ బుజ్జి బాబు,ఎం.పీ.ఓ వీరాస్వామి, పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు,సంగం నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు,లింగాల మారేష్ మత్స్య శాఖ మురళి తదితరులు పాల్గొన్నా రు.

## విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

## ఖాళీల వివరాలు

కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట, భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్, దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం,భద్రాచలం, ఇల్లందు

సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.